




మన భానుపురి

ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

శనివారం 29 ఆగస్టు 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 2









# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి








## -శ్రీసంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న పటేల్ రమేష్ రెడ్డి

భానుపురి /సూర్యాపేట కల్చరల్

అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి పర్వదినం ప్రజలందరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. అమ్మవారి కృపతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవడంతో పాటు సోదరభావం, మానవతా విలువలను కాపాడుకోవాలని సూచించారు. అమ్మవారి ఆశీస్సులు సూర్యాపేట ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, ప్రజల కుటుంబాలు సుఖసంతోషాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కౌన్సిలర్ వెలుగు వెంకన్న, ధరావత్ వెంకన్న, అరవింద్ రెడ్డి, వల్దస్ దేవేందర్, తండు శ్రీను, యాట ఉపేందర్, శ్రీకాంత్, ధర్మ నాయక్, రాజు, దేవాలయ గౌరవ అధ్యక్షులు నూక వెంకటేశం గుప్త, అధ్యక్షులు బ్రాహ్మాండ్లపల్లి మురళీధర్, ప్రధాన కార్యదర్శి పబ్బా ప్రకాశరావు, కన్వీనర్ నరేంద్రుని విద్యాసాగర్ రావు, ఉపాధ్యక్షులు సోమ శ్రీశైలం బెలిదే అశోక్ ,తాళ్లపల్లి రామయ్య, బ్రాహ్మణపల్లి బాల చంద్రుడు, బోనగిరి విజయకుమార్, గోపారపు రాజు,ముదిరెడ్డి లింగ రెడ్డి, బ్రాహ్మణపల్లి శివప్రసాద్ , దేవరశెట్టి సోమయ్య, వందనపు వెంకటేశ్వర్లు ,నూకా రవి శంకర్ దేవాలయ అర్చకులు ఇరువంటి శివరామ కృష్ణ శర్మ,బట్టార వంశీకృష్ణ శర్మ, అశోక్ మిశ్రా, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు..






# ఘనంగా శ్రీ సంతోషిమాత జన్మదిన వేడుకలు













భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా శ్రీ సంతోషిమాత అమ్మవారి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ సంతోషిమాత జన్మదినం సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ అమ్మవారికి తెల్లవారుజామున 108 కలశము లతో అభిషేకం నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు చేపూరి సంతోష్ రామ్ కుమార్ , కీర్తి ప్రియ దంపతులు అమ్మవారికి సమర్పించిన పట్టు వస్త్రాలు అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాఖీ ఉత్సవం నిర్వహించారు. భక్తులు ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకున్నారు. సంతోషిమాతకు ఉద్యాపన వ్రతం, వడిబియ్యం, మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకొని-వెన్నెల్లో పారాయనం, నామకరణ మహోత్సవం, పవలింపు సేవ కార్యక్రమాలు నిర్వహించి మూడు రోజులుగా జరుగుతున్న జన్మదిన వేడుకలను పరిసమాప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ నూక వెంకటేశం గుప్తా, బ్రాహ్మా0డ్లపల్లి మురళీధర్ పబ్బా ప్రకాశరావు, ఉప్పల రమేష్, యామ వెంకటేశ్వర్లు, దేవరశెట్టి సోమయ్య, తల్లాడ కృష్ణమూర్తి, భక్తులు చల్లా కృష్ణ, చిల్ప అశ్విన్, చల్లాలక్ష్మి కాంత్ దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30 నుండి ఆయుధ చండి అతి రుద్ర యాగం



భానుపురి /వనపర్తి

ఈనెల 30 నుండి అక్టోబర్ 13 వరకు పెబ్బేరు రోడ్డు లోని విజయ డైరీ పక్కన శ్రీకృష్ణ కాలచక్రం ఆధ్వర్యంలో 92వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు జరుగుచున్నవి. ఇందులో భాగంగా శుక్రవారం శ్రీకృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాజు యాదవ్, కృష్ణ, పూరి సురేష్ శెట్టి, ఎలిశెట్టి వెంకటేష్, కొండూరు ప్రవీణ్, శ్రీరామ్ రెడ్డి, అవినాష్, అమృతయ తదితరులు పాల్గొన్నారు.

## వేణారెడ్డికి రాఖీలు కట్టి అభిమానాన్ని చాటుకున్న మహిళలు



భానుపురి /సూర్యాపేట టౌన్

రాఖీ పౌర్ణమి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రం విద్యానగర్ లోని కొప్పుల వేణారెడ్డి గెస్ట్‌హౌస్‌లో ఆసక్తికరమైన పరిణామం శుక్రవారం చోటుచేసుకుంది. గతంలో రాంరెడ్డి దామోదర్‌రెడ్డికి రాఖీ పండుగ సందర్భంగా మహిళలు రాఖీలు కడుతూ వస్తున్న ఆనవాయితీకి కొనసాగింపుగా, ఆయన ప్రస్తుతం మన ముందు లేకపోవడంతో ఆయనతో అనుబంధం ఉన్న మహిళలు, అదే ఆప్యాయతతో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డికి రాఖీలు కట్టారు. దామోదర్‌రెడ్డితో గతంలో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ మహిళలు వేణారెడ్డికి రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గెస్ట్‌హౌస్‌లో ఆత్మీయ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రాచకొండ శ్రీనివాస్ కు రాఖీ కట్టిన మున్సిపల్ చైర్ పర్సన్

భానుపురి /సూర్యాపేట టౌన్



రాఖీ పౌర్ణమి సందర్భంగా సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్యాది కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, శ్రీ వాసవి సేవా సమితి ఉపాధ్యక్షులు, పట్టణ ఆర్యవైశ్య సంఘం పొలిటికల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ కు శుక్రవారం రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్షాబంధన్ అన్నాచెల్లెళ్ల ఆప్యాయతల అనురాగాలకు పేరుగాంచిందని అన్నారు. తన సోదరుడు క్షేమంగా ఉండాలని భావిస్తూ ఆడపిల్లలు తమ అన్నదమ్ములకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేస్తారని తెలిపారు. తమ సోదరి సుఖసంతోషాలతో జీవించాలని అన్నాతమ్ముళ్ళు దీవిస్తారని ఆమె తెలిపారు.

# ఆశలకు కనీస వేతనాలు ఇవ్వాలి

**– ఆశ వర్కర్స్ నల్గొండ జిల్లా నాయకురాలు చెరుకు జానకి**

భానుపురి/కట్టంగూర్



గ్రామస్థాయిలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్ల సేవలను ప్రభుత్వం గుర్తించి కనీస వేతనంగా రూ .26000 చెల్లించాలి. సెలవు దినాల్లోనూ వైద్య సేవలు అందిస్తున్న తమపై రోజురోజుకు పని భారం అధికమవుతుంది. టీ ఏ, డి ఎ సదుపాయం కల్పించడంతోపాటు ప్రమాద బీమాను కూడా వర్తింపజేయాలి. పథకాలన్నింటిలో కీలకపాత్ర పోషిస్తున్న ఆశలను ఉద్యోగ భద్రత కల్పించాలి.

# సూర్యాపేట ఉద్యమాలు విఫలమైనట్లు చరిత్రలో లేదు



భానుపురి /సూర్యాపేట టౌన్

ఉమ్మడి జిల్లాలో సూర్యాపేటలో జరిగిన ఉద్యమాలు విజయం సాధించకుండా విఫల మైన సంఘటనలు చరిత్రలో లేవని బిజెపి రాష్ట్ర నాయకురాలు పాదూరి కరుణ అన్నారు. శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని బుల్లెట్ ట్రైన్ సాధన అఖిలపక్ష పోరాట కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో 15వ రోజు రైతు సంఘం నాయకులు పాల్గొనగా దీక్షకు సంఘీభావం తెలిపి వారు మాట్లాడారు. సూర్యాపేటకు కొన్ని శతాబ్దాలుగా వాణిజ్య వ్యాపార పరంగా ఆసియా ఖండంలోని మంచి గుర్తింపు ఉందని అలాంటి పట్టణాన్ని పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని దీనికి తోడు కుట్రలు కూడా జరుగుతున్నాయని వారు ఆరోపించారు. బ్రిటిష్ వారి కాలంలోనే సూర్యాపేటకు రైలు సౌకర్యం కల్పించాల్సి ఉండగా భూస్వాముల పెత్తందార్ల నిరంకుశత్వం కారణంగా అభివృద్ధికి నోచుకోలేదని వారన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత లక్షల కోట్లు ఖర్చు చేసి విద్యుత్ తో రైళ్ళు నడిచే విధంగా వేగవంతమైన రైలు ప్రయాణం సౌకర్యం కల్పించిందన్నారు. శిధిలావస్థలో ఉన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు 750 కోట్ల రూపాయలు మంజూరు చేసి ప్రపంచ స్థాయిలో సుందరీ కారణంగా చేస్తుందన్నారు. అలాంటి తెలంగాణలో వచ్చిన బుల్లెట్ రైలు అవసరం లేని చోటుకు మార్చడంపై తీవ్రంగా ఆగ్రహించారు. ప్రజాప్రయోజనాలకు ప్రభుత్వ పథకాలను ఉపయోగపడేలా పాలకులు ప్రవర్తించాలి తప్ప స్వార్థ చింతనతో ప్రజాగ్రహానికి గురికా వద్దని హెచ్చరించారు. సూర్యాపేట ప్రజలు ఒక్కసారి ఉద్యమం మొదలుపెట్టారంటే ఫలితం చూడకుండా వదిలిన సంఘటనలు చరిత్రలో లేవని గుర్తు చేశారు. అవి ఎలాంటి ఉద్యమాలైనా ఎక్కడ విఫలం కాలేదని ప్రపంచ స్థాయిలో ఉద్యమాలు జరిగిన చరిత్ర సూర్యాపేటకు మాత్రమే ఉన్నదన్నారు. సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ కొనసాగించేందుకు బిజెపి తరఫున ఎంతవరకైనా పోరాడుతామని వారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దీక్షకు కూర్చున్న వారికి నిమ్మరసం అందజేసి విరమింప చేశారు. దీక్షలో కూర్చున్న వారందరికీ రాఖీ పండుగ సందర్భంగా రాఖీలు కట్టి సోదర భావం ప్రదర్శించారు. వీరి వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ ఉన్నారు.



**-రైతు సంఘం నాయకుల15వ రోజు దీక్ష**

బుల్లెట్ ట్రైన్ సాధన అఖిలపక్ష పోరాట కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం సిపిఎం పార్టీ అనుబంధ సంస్థ రైతు సంఘం ఆధ్వర్యంలో 32 మంది సభ్యులు దీక్షలు కూర్చున్నారు. ఈ దీక్షలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు మల్లు నాగార్జున రెడ్డి, కాకి శంకర్ రెడ్డి, దండ వెంకటరెడ్డి, అవిరి అప్పయ్య, కొప్పుల రజిత, వీరబోయిన రవి, నెమ్మది లాజర్, శేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, రామ్ రెడ్డి, జనార్దన్ గౌడ్, కృష్ణారెడ్డి, వీరస్వామి, పుల్లయ్య, వీరారెడ్డి, శేఖర్, యాదయ్య, మోహన్ రెడ్డి, సర్దార్ కృష్ణ, వెంకన్న లు దీక్షలో కూర్చున్నారు.

**-దీక్షకు పలువురు సంఘీభావం.**

బుల్లెట్ రైలు సాధన కోసం రైతు సంఘం ఆధ్వర్యంలో 15వ రోజు దీక్షలో పాల్గొన్న వారికి బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. టిఆర్ఎస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, వై వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, గుర్రం సత్యనారాయణరెడ్డి, జీవన్ రెడ్డి, జీడి బిక్షం,నిమ్మది బిక్షం, సాగర్ రెడ్డి, సిపిఎం నాయకులు వేల్పుల వెంకన్న, జర్నలిస్టు వజ వీరయ్య,కోట గోపి, ఎమ్మెల్యే నాయకులు బుద్ధ సత్యనారాయణ, అఖిలపక్ష నాయకులు రమణాచారి,ధర్మార్జున్ ,డేవిడ్ కుమార్, కొత్తపెల్లి శివకుమార్,బూర వెంకటేశ్వర్లు, తల్లమల్ల హసీన్,చల్లమల్ల నరసింహ, వెలుగు వనిత, పేర్ల నాగయ్య, భయ్యా మల్లికార్జున్,సట్టునాగయ్య, తదితరులు సంఘీభావం తెలిపారు.

# మూడు తరాల అపురూప రక్షా బంధం









**-పల్లెపాడు వేదికగా కన్నుల పండుగగా రాఖీ వేడుక..**

భానుపురి/ నార్కెట్ పల్లి

రాఖీ పౌర్ణమి సందర్భంగా మూడు తరాల అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధం నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం పల్లెపాడు గ్రామంలో అపురూప దృశ్యంగా కనిపించింది.వయసు పెరిగినా, తరాలు మారినా అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమానురాగాలు చెక్కుచెదరవని చాటిచెప్పేలా జరిగిన ఈ వేడుక అందరినీ ఆకట్టుకుంది. నాగారం గ్రామ సర్పంచ్, 96 ఏళ్ల గుంటకండ్ల రామచంద్రారెడ్డి గారికి ఆయన 98 ఏళ్ల అక్క అండమ్మ,చెల్లెలు వసంతమ్మ రాఖీ కట్టి తమ్ముడిపై అపారమైన ప్రేమను కురిపించారు .అనంతరం రామచంద్రారెడ్డి తన సోదరి కాళ్లకు నమస్కరించి ఆమె ఆశీర్వాదం తీసుకోవడం అందరినీ ఆకట్టుకుంది.వయసు పెరిగినా ఆత్మీయతకు వయసు లేదని చాటిచెప్పిన ఈ దృశ్యం పలువురి హృదయా లను హత్తుకుంది. అదే కుటుంబంలో మరో తరం అనుబంధం కూడా రాఖీ పండుగ సందర్భంగా మరింత అందంగా కనిపించింది. తెలంగాణ మాజీ మంత్రి,వర్యులు సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి కి ఆయన సోదరీమణులు భారతమ్మ, రేణుక రాఖీ కట్టి ఆశీర్వదించారు. ఇక మూడో తరంలో గుంటకండ్ల జగదీష్ రెడ్డి తనయుడు వేమన్ రెడ్డికి ఆయన సోదరీమణులు భావన, లహరి లు రాఖీ కట్టి అన్నాచెల్లెళ్ల ప్రేమను చాటుకున్నారు. ఇలా ఒకే కుటుంబానికి చెందిన మూడు తరాల రాఖీ బంధం పల్లెపాడు వేదికగా, చూసినవారికి కన్నుల పండుగగా నిలిచింది. కాలం మారినా,తరాలు మారినా అన్నాచెల్లెళ్ల అనుబంధం మాత్రం తరగదని చాటిచెప్పిన ఈ అపురూప ఘట్టం రాఖీ పండుగకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది.

# రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్ల తొలగింపు

భానుపురి/కట్టంగూర్



మండలంలోని కలిమెర గ్రామం నుంచి సత్యనారాయణపురం వెళ్లే మార్గంలో చెట్ల కొమ్మలు రహదారికి అడ్డుగా ఉండటంతో రైతులు, ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు కలుగుతుండటంతో ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ తోటకూరి జలజ యాదయ్య దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సర్పంచ్ చొరవ తీసుకుని చెట్ల కొమ్మల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే ముత్యాలమ్మ తల్లి చెరువు కట్ట సమీపంలో చెట్ల కొమ్మలు ఉండటం వల్ల త్వరలో జరిగే బోనాల కార్యక్రమానికి కూడా అంతరాయం కలిగే అవకాశం ఉండటంతో వాటిని సైతం తొలగించారు. దీంతో సాఫీగా ప్రయాణం సాగనుంది . ఈ కార్యక్రమం సర్పంచ్ తోటకూరి జలజ యాదయ్య తోపాటు ఉప సర్పంచ్ ఖమ్మంపాటి లింగమ్మ యాదయ్యగౌడ్ల ఆధ్వర్యంలో వార్డు సభ్యుల సహకారంతో కొనసాగింది.

# దళితులపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి: కేవిపిఎస్



భానుపురి/కట్టంగూర్

మండలంలోని మునుకుంట్ల గ్రామంలోని మారెమ్మ దేవాలయంలో బోనాలు సమర్పించేందుకు వెళ్లిన దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవిపిఎస్) శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, నాయకులు శిలుముల రామస్వామి మాట్లాడుతూ ఉపసర్పంచ్ మల్లేష్‌తో పాటు దాడిలో పాల్గొన్న నిందితులందరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయాలన్నారు. సమాజంలో నేటికీ దళితులపై కుల వివక్ష చూపడం, ఆలయ ప్రవేశాన్ని అడ్డుకుని దాడికి పాల్పడటం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. నల్గొండ జిల్లా ఎస్పీ జోక్యం చేసుకుని బాధిత కుటుంబాలకు రక్షణ కల్పించాలని, నిందితులను వెంటనే అరెస్ట్ చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.